రాజన్న ఆలయ ఉద్యోగులకు పదోన్నతి

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 13: వేములవాడ రాజన్న ఆలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న 6 గురు ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించినట్లు శుక్రవారం ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఉత్తర్వులను అందజేశారు. పదోన్నతి పొందిన ఉద్యోగుల్లో నరాల రాజు,పొల్సాని రాజు,రాకేశ్,గుడిపల్లి రమణ, మేకల వెంకటేశ్, కనకదుర్గ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు శ్రవణ్, శ్రీనివాస్, పర్యవేక్షకులు పూజిత, కూరగాయల శ్రీనివాస్, పురాణం వంశీ, ఎడ్ల శివసాయి ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బోయినపల్లి, సెప్టెంబర్ 13 : కోరెం-దుండ్రపల్లి గ్రామాల మధ్య వాగులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం ఉదయం ఫాజూల్‌నగర్‌కు చెందిన ట్రాక్టర్ వాగు నుంచి ఇసుక తరలిస్తుండగా పట్టుకొని, ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట, సెప్టెంబర్ 13 : మండలంలోని వట్టిమల్ల గ్రామంలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జవ్వాజి చిన్న తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షుడు గొల్లపల్లి తిరుపతిగౌడ్, కోశాధికారి గొల్లపల్లి సాయికుమార్, సలహాదారులుగా వీఎల్లయ్యగౌడ్, కార్యవర్గ సభ్యులుగా గుండ రమేశ్ గౌడ్, వీ కృష్ణ, పాలకుర్తి నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పీఆర్టీయూ..

ఎల్లారెడ్డిపేట: వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గర్గుల కృష్ణహరి, ప్రధాన కార్యదర్శిగా బొల్లి భగవాన్, అసోసియేట్ అధ్యక్షుడిగా గోలి ఆనంద్, ఉపాధ్యక్షులుగా ఎస్ త్రివేణి, టీ తిరుపతి, కే మల్లారెడ్డి, కార్యదర్శులుగా ఎస్ జయరాం, ఎండీ షఫీ, పీ కల్పన, ఉదయశ్రీను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పోలుక ఆనంద్ వ్యవహరించారు. ఇక్కడ షేక్ బాబు, చేరాల ప్రభాకర్, టీ పూర్ణచందర్ ఉన్నారు.

మండెపల్లిలో రెడ్డి యూత్ ..

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 13 : తంగళ్లపల్లి మండలం మండెపల్లిలోని రెడ్డి యూత్ నూతన కారయవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నేబూరి ప్రశాంత్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా పన్యాల దుర్గారెడ్డి, కోశాధికారిగా రావులపల్లి వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రాంరెడ్డి, మహిపాల్‌రెడ్డి, సురేశ్ రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, ప్రదీప్ రెడ్డి,దేవురెడ్డి, హేమంత్‌రెడ్డి ఎన్నికయ్యారు.

కలప దుంగలు పట్టివేత

కోనరావుపేట, సెప్టెంబర్ 13: మండంలోని నిజామాబాద్, కోనరావుపేట గ్రామాల పరిధిలో ఉన్న వడ్రంగి దుగొడ యంత్రాల వద్ద ఫారెస్ట్ సెక్షన్ అధికారులు మోహన్‌లాల్, శ్రీనివాస్ తనిఖీ చేశారు. కోనరావుపేటలో దేవరకొండ నర్సింహాచారి వద్ద రూ.8వేలు, చంద్రగిరి శ్రీనివాస్ వద్ద రూ.4 వేలు, నిజామాబాద్‌లో కిషన్, రాజుల వద్ద రూ.27వేల విలువ గల కలప దుంగలను పట్టుకున్నట్లు తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

చందుర్తి,సెప్టెంబర్ 13 :ప్రతి ఒక్కరూ హెచ్ఐవీపై అవగాహన కలిగి ఉండాలని పద్మపాణి సొసైటీ లింక్ వర్కర్ ఎన్ సంజీవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎన్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పద్మపాణి సొసైటీ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హెచ్ఐవీ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి

చందుర్తి, సెప్టెంబర్ 13 : ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే నమోదు చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో నటరాజన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 నుంచి 21 వరకు పంచాయతీ కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు.

శ్రీగాధ వాసికి డాక్టరేట్

గంభీరావుపేట, సెప్టెంబర్ 13 : మండలంలోని శ్రీగాధకు చెందిన వేముల కాశాగౌడ్ శుక్రవారం తెలంగాణ వర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. తెలంగాణ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగంలో డాక్టర్ ప్రొఫెసర్ రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో సహకార సంఘాల సమస్యలు, రాజన్న సిరిసిల్ల భవిష్యత్ అనే అంశంపై వారు పరిశోధన చేశారు. ఈ సందర్భంగా కాశాగౌడ్‌ను పలువురు అధ్యాపకులు అభినందనించారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై చర్యలు

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 13 : తంగళ్లపల్లి మండలంలో సిరిసిల్ల-సిద్దిపేట రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు జిల్లెల్ల ఎక్స్‌రోడ్‌లో ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాల నివారణకు రేడియం స్టికర్లు ఏర్పాటు చేశారు.

సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్న పోలీసులు

రుద్రంగిలో బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు

సిరిసిల్ల రూరల్: అరికెగపూడి గాంధీ నివాస సమీపంలో..

వేములవాడ : పోలీసుల అదుపులో విజయ్ ..

గంభీరావుపేటలో..



కోనరావుపేటలో పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు

ముందస్తు అరెస్టులు

- హైదరాబాద్ వెళ్లకుండా బీఆర్ఎస్ నాయకులకు పోలీసుల అడ్డంకులు
- ఠాణాల్లోనే నిరసన వ్యక్తం చేసిన గులాబీ శ్రేణులు

హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి ఘటన నేపథ్యంలో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా గులాబీ శ్రేణులను పోలీసులు నిర్బంధించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్లకు తరలించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయనకు మద్దతుగా హైదరాబాద్‌కు బయలు దేరేందుకు వెళ్తున్న కార్యకర్తలు, నాయకుల ఇంటికెళ్లి పోలీసులు అడ్డుకున్నారు. బయటకు వెళ్లవద్దంటూ హౌస్ అరెస్ట్ చేశారు.

వేములవాడ, సెప్టెంబర్ 13 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ గుండాలు హత్యకు పన్నాగం పన్నారని కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుల దాడి నిరసిస్తూ మాజీ మంత్రి హరీశ్ రావు ఇచ్చిన పిలుపుమేరకు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేశ్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, నాయకులు రామతీర్థపు రాజు, మైలారం రాముని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ప్రతి పక్షాల గొంతు నొక్కే ప్రయత్నం

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం నిర్బంధాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు సీపీ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు అందె సుభాశ్, ఎడ్ల సందీప్, నమిలికొండ శ్రీనివాస్, అజ్మీరా తిరుపతినాయక్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రాజ్‌నర్సాగౌడ్, పిల్లి కిషన్, నేవూరి వెంకటనర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్‌లో..

ముస్తాబాద్ : ఎమ్మెల్యే హరీ శ్ రావు ఇచ్చిన పిలుపు మేరకు.. సీపీ కార్యాలయం ముట్టడి నేపథ్యంలో మండలంలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అక్రమ అరెస్టు చేశారు. స్టేషన్‌కు తరలించిన వారిలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, పట్టణాధ్యక్షుడు ఏ నర్సింహా రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సర్వర్‌పాషా, అన్వర్, మెంగని మనోహర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ చిగురు నరేశ్, సంతోష్‌రావు, భరత్, చెవుల మల్లేశ్‌యాదవ్, శీలం స్వామి, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు ఎండీ నవాజ్, సోషల్ మీడియా వారియర్ పరిధిపేట వెంకటేశ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

బోయినపల్లిలో..

బోయినపల్లి : మండలంలోని బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేశారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండయ్యను కరీంనగర్‌లోని ఆయన నివాసం నుంచి పోలీసులు బయటకు వెళ్ల నివ్వలేదు. మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శంకర్, తడగొండ మాజీ సర్పంచ్ చిందం రమేశ్, మరో ఇద్దరిని పోలీస్‌లు అరేస్టు చేశారు. సాయంత్రం వ్యక్తిగత పూచి కత్తుపై వదలిపెట్టారు.

రుద్రంగిలో..

రుద్రంగి: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన వారిలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కమలాకర్, నాయకులు మహేశ్,భూమయ్య,రాజేశం, ఆనందం, గణేశ్ ఉన్నారు.

పోలీసుల వలయాన్ని దాటుకుని.. హైదరాబాద్‌కు

సిరిసిల్ల రూరల్: పోలీసులు ముందస్తు అరెస్టుల నేపథ్యంలో వలయందాటి, చాకచక్యంగా జిల్లా సరిహద్దు దాటుకొని హైదరాబాద్‌కు నాయకులు చేరుకున్నారు. అక్కడ అరికెపూడి గాంధీ నివాస సమీపంలో పోలీసులు అడ్డుకుని, సమీప ఠాణకు తరలించినట్లు తంగళ్లపల్లి నేతలు తెలిపారు. వారిలో బీఆర్ఎస్ సీనియర్ నేత పడిగెల రాజు, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణా రెడ్డి, జాగృతి మండలాధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, తోకల మహేశ్, జంగపల్లి భిక్షపతి, చెరుకు రాజు, దుబాసి మహేశ్, యాదగిరి, కరుణాకర్ ఉన్నారు.

ఇల్లంతకుంటలో..

ఇల్లంతకుంట: ప్రతి పక్షాల గొంతును కాంగ్రెస్ ప్రభుత్వం నొక్కుతోందని మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకుడు సుధగోని శ్రీనాథ్ గౌడ్ అన్నారు. పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన వారిలో వైస్ ఎంపీపీ, యూత్ మండల అధ్యక్షుడు బుర్ర సూర్య గౌడ్ ఉన్నారు.

గంభీరావుపేటలో..

గంభీరావుపేట : మండల బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి గంద్యాడపు రాజు, మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి, యూత్ మండలాధ్యక్షుడు ఎడరత్నాకర్, కార్యదర్శి చిట్టంపల్లి భిక్షపతి ఉన్నారు.

ఆర్‌కేపూడి గాంధీని అరెస్టు చేయాలి

సిరిసిల్ల టౌన్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌషిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన ఆర్‌కెపూడి గాంధీని వెంటనే అరెస్ట్ చేయాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని నేతన్నచౌరస్తాలో చేతులకు సంకెళ్లు ధరించి వినూత్న నిరసన తెలిపారు. మట్టే నరేశ్, కోడం వెంకటేశ్, సాయి, శ్రీనివాస్, వంశీ, రోహిత్, సాయి, హర్షిత్, తదితరులున్నారు.

నిర్బంద పాలన కొనసాగుతుంది

సిరిసిల్ల టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్బంధపాలన కొనసాగుతున్నదని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి విమర్శించారు. మాజీ మంత్రి హరీశ్ రావు పిలుపుమేరకు శేర్‌లింగంపల్లిలో నిర్వహిస్తున్న విస్తృతస్థాయి సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్లనున్న బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, అన్నారం శ్రీనివాస్, పోచవేణి, ఎల్లయ్య, గుండ్లపల్లి పూర్ణచందర్, దిడ్డి రాజు, దార్ల సందీప్, సుంకపాక మనోజ్, సబ్బని హరీశ్, వెంగళ శ్రీనివాస్, తుమ్మ రాజు, మ్యాన రవి, పోరండ్ల రమేశ్, తదితరులున్నారు.

సిరిసిల్ల రూరల్‌లో..

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్యను వారి నివాసాలకు వెళ్లి, పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. జిల్లెల్లలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధును తన నివాసం నుంచి హైదరాబాద్‌కు బయలు దేరగా, పోలీసులు చేరుకుని ముందస్తు అరెస్టు చేశారు. సారంపల్లిలోని మాజీ సర్పంచ్ కొయ్యడ రమేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

కోనరావుపేటలో..

కోనరావుపేట : మండంలోని పలువురు బీఆర్ఎస్ నేతలను ముందస్తు ఆరెస్టు చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, మాజీ సర్పంచ్ వెన్నమనేని వంశీకృష్ణరావులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు.

చందుర్తిలో..

చందుర్తి : బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి, చందుర్తి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మాజీ వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, మాజీ సర్పంచ్ దుమ్ము ఆనంద్, బైరగోని రమేశ్, మాజీ కోఆప్షన్ మెంబర్ కమలాకర్ తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్ : ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

చందుర్తి : పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

నేడు కరీంనగర్ కథలు పుస్తక పరిచయ సభ

ముఖ్య అతిథిగా హాజరు కానున్న కేంద్ర సాహిత్య అకాడమీ కన్వీనర్ మృణాళినీ

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి జిల్లా కవులు, రచయితలు రాసిన కథల పుస్తకావిష్కరణకు రంగినేని చారిటబుల్ ట్రస్టు వేదిక కానున్నది. రంగినేని సుజాత-మోహన్‌రావు ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్న పుస్తక పరిచయ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలీ కన్వీనర్ మృణాళినీ, విశిష్ట అతిథిగా ప్రసిద్ధ కథా రచయిత అల్లం రాజయ్య హాజరు కానున్నారు. ఉమ్మడీ కరీంనగర్ గడ్డపై వికసించిన సాహితి పరిమళాలు మాజీ ప్రధానీ స్వర్గీయ పీవీ నర్సింహరావు, దివంగత మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రాజేశ్వర్‌రావు, తెలంగాణ తొలితరం రచయిత గూడూరి సీతారాం. నల్ల ఆదిరెడ్డి, మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు, జూకంటి జగన్నాథం, బహుభాషా వేత్త నలిమెల భాస్కర్‌లాంటి రచయితలు రాసీన 63 కథలతో కరీంనగర్ కథల పుస్తకంగా తీర్చిదిద్దారు. నేడు రంగినేటి ట్రస్టులో పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. రాష్ట్రంలోని కవులు, రచయితలు పెద్ద సంఖ్యలో సభకు హాజరు కానున్నారు.

రక్తహీనత పరీక్షలు చేయించుకోండి

కలెక్టరేట్, సెప్టెంబర్ 13: జిల్లాలోని గర్భిణీ, బాలింతలు, పిల్లలు అందరూ రక్తహీనత పరీక్షలు చేయించుకోవాలని జిల్లా సంక్షేమాధికారి సూచించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఏడో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సిరిసిల్ల, వేములవాడ పరిధిలోని అన్ని గ్రామాల్లో, పట్టణ పరిధిలోని వార్డుల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కాగా, అన్ని శాఖల సమన్వయంతో వైద్య, ఆరోగ్య శాఖ, మెడికల్ అధికారి ద్వారా రక్తహీనత పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమములో సీడీపీవోలు సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశలు, కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు.

విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తాం

బోయినపల్లి, సెప్టెంబర్ 13 : మండలంలోని వినియోగదారులకు ఎటువంటి విద్యుత్ సమస్యలు రాకుండా చూస్తామని సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ అన్నారు. శుక్రవారం కొత్తపేటలో వినియోగదారులకు, రైతులకు విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ ఒక్క రైతు కూడా విద్యుత్ సమస్యతో బాధపడవద్దని విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఆయన వెంట సెస్ ఏఈ ప్రశాంత్, రైతులు, వినియోగదారులున్నారు.

మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

చందుర్తి, సెప్టెంబర్ 13 : మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని ఏఎస్సై ప్రమీల అన్నారు. శుక్రవారం చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పోలీస్ శాఖ, ఆధ్వర్యంలో మహిళల భద్రత, లైంగిక వేధింపులు, సైబర్ క్రైం, ఆన్లైన్ మోసాలు, ర్యాగింగ్, ఈ విటీజింగ్ తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో వారోత్సవాలు..

చందుర్తి,సెప్టెంబర్ 13: సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. శుక్రవారం మండలంలోని బండపల్లి గ్రామంలో కామ్రేడ్ గడ్డం తిరుపతి రెడ్డి స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం సాయుధ రైతాంగ పోరాటంలో వారి సేవలను గుర్తుజేశారు. ఇక్కడ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, కేవీ అన సూర్య, గాజుల పోశెట్టి, కొకపేట శాంతక్క,మల్లేశం ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 13 : సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి కట్ట రమేశ్ అన్నారు. జిల్లా వైద్యాధికారి వంతరావు ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని గాలిపెల్లి పల్లె దవాఖాన పరిధిలోని తాళ్లపెల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య పాల్గొన్నారు.

ఈత వనం ఉపాధితో పాటు పర్యావరనాన్ని రక్షిస్తుంది

జిల్లా ఎక్సైజ్ అధికారి పంచాక్షరి

ముస్తాబాద్, సెప్టెంబర్ 13 : ఈత వనం పెంపకంతో పర్యావరణ రక్షణతో పాటు గీత కార్మికులకు ఉపాధి పొందుతారని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి పేర్కొన్నారు. మండల కేంద్రంలో గీత కార్మికులకు సంబంధించిన రెండు ఎకురాల స్థలంలో 2000 ఈత మొక్కలను శుక్రవారం అబ్కారి శాఖ జిల్లా అధికారి, స్థానిక గీత కార్మిక సంఘం నాయకులతో కలిసి నాటారు. ఈ సందర్భంగా పంచాక్షరి మాట్లాడుతూ మొక్కలను నాటి సంరక్షించునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకుడు తాళ్ల పెల్లి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ గుండెని శ్రీనివాస్, రాజారాం యాదగిరి బాలయ్య, గంగయ్య, ఆంజనేయులు. దేవేందర్, శ్రీనివాస్, ఎక్సైజ్ శాఖ సీఐ శ్రీనివాస్, అధికారులు పంచాయతీ కార్యదర్శి గీత కార్మికులు పాల్గొన్నారు.

ఈత మొక్కలు పంపిణీ చేస్తున్న ఎక్సైజ్ అధికారి పంచాక్షరి, గీత కార్మికులు

సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు

కలెక్టరేట్, సెప్టెంబర్ 13 : సీతారాం ఏచూరి మరణం పార్టీకి, దేశానికి తీరని లోటని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఐద్వా ఆధ్వర్యంలో సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి ఘన నివాళులర్పించారు. అమలాల్ శుక్ల కార్మిక భవనం వద్ద ఐద్వా ఆధ్వర్యంలో సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి సంతాపం తెలిపి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యక్షురాలు సురాం పద్మ కొండ సుజాత మహిళలు పాల్గొన్నారు.

వేములవాడ: సీతారాం ఏచూరికి వేములవాడ సీపీఎం శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. శుక్రవారం తెలంగాణ చౌక్‌లో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎగమాటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఆయన మరణం సీపీఎంకు తీరని లోటన్నారు. వేములవాడ డివిజన్ సీపీఎం నాయకులు ఎగమాటి ఎల్లారెడ్డి, ముక్తికాంతా అశోక్, మల్లారపు ప్రశాంత్, గురజాల శ్రీధర్, రామంచ అశోక్, పర్శరాం, మహిళా నాయకురాలు విమల, మల్యాల నర్సయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు అశోక్, తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సీఐటీయూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపట్టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శుక్రవారం మండలకేంద్రంలోని సీఐటీయూ భవన కార్మిక మండలాధ్యక్షుడు గీస భిక్షపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేశ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సీఐటీయూ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు సీఐటీయూ అమాలి కార్మిక మండలాధ్యక్షుడు పిట్ల రంగయ్య మండల నాయకులు రాజేందర్, నరేశ్, రమేశ్, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సమస్యను ధైర్యంతో ఎదుర్కోవాలి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 13: ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని మానసిక వైద్య నిపుణులు ప్రవీణ్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం దుమాల ఏకలవ్య మాడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ వీక్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఆత్మన్యూనతా భావం వదిలీ సమస్య వచ్చినప్పుడు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మిత్రులతో షేర్ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా మానసిక ఇబ్బందులు తలెత్తితే 14416కు కాల్ చేసి సేవలు పొందాలన్నారు. ఇక్కడ వైద్యాధికారులు స్రవంతి, చిరంజీవి, ప్రిన్సిపాల్ మంజీత్ ఉన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న డాక్టర్ ప్రవీణ్

మండప నిర్వహకులు నిబంధనలు పాటించాలి

ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 13: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వహకులు నిబంధనలు పాటించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్ల పట్టణ పరిధిలోని పలు గణేశ్ మండపాలను పరిశీలించి, నిర్వహకులకు నిర్వహణ, నిమజ్జనంపై సూచనలు చేసి, మాట్లాడారు. నిమజ్జనం రోజున ఎట్టిపరిస్థితుల్లో డిజేలకు అనుమతి లేదని స్పష్టంచేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీస్‌లకు సహ